page 20_01 page 20.qxd 19-04-2026 PM 10:28 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
20 ఏప్రిల్ 2026 సోమవారం పేజీలు 4

# మహిళలపై వేధింపులు సహించం : డీఎస్పీ భార్గవి



– బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

**మంత్రాలయం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త;**

మహిళలపై వేధింపులు జరిగితే సహించబోనని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి అన్నారు. మండలంలోని చిలకలడోణ గ్రామంలో మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ, బాలికల విద్యాభివృద్ధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో మంత్రాలయం సీఐ దస్తగిరిబాబు, పోలీస్‌స్టేషన్ ఎస్ఐ మల్లికార్జున, శక్తి టీం సభ్యులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ భార్గవి మాట్లాడుతూ మహిళల భద్రత సమాజ అభివృద్ధికి పునాది అని తెలిపారు. మహిళలపై వేధింపులు, హింసకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, అవి బాలికల విద్యా అవకాశాలను దెబ్బతీస్తాయని చెప్పారు. తల్లిదండ్రులు తమ కుమార్తెల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వేసవికాలంలో దొంగతనాలు పెరిగే అవకాశం ఉండడంతో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామానికి సమీపంగా ఎన్‌హెచ్-167 జాతీయ రహదారి ఉండడంతో రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని గ్రామ ప్రజలకు సూచించారు. అనుమానస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కట్టుకున్న భార్యను..
# కత్తితో చంపిన.. కసాయి భర్త..!

: కట్టుకున్న భర్తే కాలయముడయ్యాడు
: కాపురానికి రాలేదని భార్యను అత్యంత దారుణంగా కడతేర్చాడు



**ఎమ్మిగనూరు క్రైం,ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**
కట్టుకున్న భర్తే.. ఆమె పాలిట కాల యముడయ్యాడు. నిత్యం తాగడానికి డబ్బులు ఇవ్వలేదని రోజు భర్త నుండి వేధింపులు భరించలేక దూరంగా ఉంటున్న ఆమెను పథకం ప్రకారం అత్యంత దారుణంగా కడతేర్చిన సంఘటన ఎమ్మిగనూరులో స్థానిక ప్రభుత్వ ప్రభుత్వ హాస్పిటల్ నందు కలకలం రేపింది. వివరాల్లోకెళ్తే ఎమ్మిగనూరు మండల పరిధిలోని గుడేకల్ గ్రామానికి చెందిన బోయ బిలికంటి రామయ్య ప్రతిరోజు తాగుడుకు డబ్బులు ఇవ్వలేదని గొడవ పడుతూ ఉండేవాడు. అది భరించలేక భార్య నరసమ్మ గత కొంత కాలంగా ఆమె పుట్టినిల్లు అయినటువంటి చిన్న తుంబలంలో ఉంటున్నారు. పెద్ద కూతురు ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి ప్రసవానికి రావడంతో ఆదివారం కూతురు ప్రసవించడంతో కూతురుని, మనవరాలిని చూడడానికి వచ్చిన బోయ నరసమ్మ భార్య వచ్చిందే సమాచారం తెలుసుకున్న బోయ రామయ్య, ఎమ్మిగనూరు మార్కెట్ నందు కత్తి కొనుగోలు చేసి పథకం ప్రకారమే ముందుగానే మద్యం సేవించి ఎమ్మిగనూరు ప్రభుత్వ హాస్పిటల్ లకు వచ్చిన భార్య నరసమ్మతో గొడవపడి కాపురానికి ఎందుకు రావడం లేదని పదేపదే ప్రశ్నించాడు. దీంతో భార్య ఈ విషయం తర్వాత మాట్లాడుతాను ఇది హాస్పిటల్ అని చెప్పినా వినకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు వార్డు సమీపంలో తన వెంట తెచ్చుకున్న కత్తితో చాతి మీద, గొంతు మీద, విచక్షణ రహితంగా పొడవడంతో అక్కడికక్కడే రక్తపు మడుగులో కూలిపోయింది. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు వైద్యం అందించినప్పటికీ కోలుకోక మృతి చెందిందని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతురాలు నరసమ్మకు ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రమాదంలో.. ప్రజారోగ్యం..!

ఎమ్మిగనూరు పట్టణంలో మినరల్ వాటర్ కేంద్రాల నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారం ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. కనీస ప్రమాణాలు పాటించకుండా, నీటిని పూర్తిస్థాయిలో శుద్ధి చేయకుండా విక్రయిస్తూ ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారు. ఎలాంటి అనుమతులు, ఐఎస్ఐ గుర్తింపు లేకుండా రోజుకు లక్షల లీటర్ల నీటిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోక పోవడం విమర్శలకు తావిస్తోంది. కనీసం తనిఖీలు కూడా చేపట్టక పోవడం వెనుక మినరల్ వాటర్ కేంద్రాల నిర్వాహకుల నుంచి భారీగా నజరానాలు ముట్టడమే కారణమన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

- శుద్ధిజలం పేరుతో మాయాజాలం
- పుట్టగొడుగుల్లా ఆర్వో ప్లాంట్లు
- కనీస ప్రమాణాలు కరువు
- ఒక్కదానికీ ఐఎస్ఐ గుర్తింపు లేని వైనం..?
- నేరుగా ట్యాంకులకు ఎక్కించి బబుల్స్‌లో నింపి విక్రయం
- (మామూలు) గా స్పందిస్తున్న అధికారులు



**ఎమ్మిగనూరు క్రైం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**
జిల్లాలో ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు అనేక చోట్ల రక్షిత నీటి పదకాలు ఉన్నాయి. వీటి ద్వారా సరఫరా చేసే నీటిని చాలా ప్రాంతాల్లో క్లోరినేషన్ చేయడం లేదు. పలుచోట్ల పైప్ లైన్లకు విచ్చలవిడిగా ఏర్పడిన లీకులతో మురుగునీరు చేరి తాగునీరు కలుషితమవుతోంది. దీంతో ప్రజలు ఎక్కువగా శుద్ధి జలాన్ని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మినరల్ వాటర్‌కు డిమాండ్ ఏర్పడింది. దీనికితోడు ఈ ఏడాది ఏప్రిల్ లోనే ఎండలు మండుతుండటంతో తాగునీటి వనరులు అడుగంటుతున్నాయి. ప్రజలకు నీటి అవసరాలు పెరగడంతో మినరల్ వాటర్ అమ్మకాలు ఊపందుకున్నాయి. దీన్ని ఆసరా చేసుకొని ఆయా కేంద్రాల నిర్వాహకులు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. కనీస జాగ్రత్తలు పాటించకుండా నీటిని పూర్తిస్థాయిలో శుద్ధి చేయకుండా అమ్ముతూ.ప్రజలను దోచుకుంటున్నారు.

**విచ్చలవిడిగా ప్లాంట్లు..!**
ఎమ్మిగనూరులో ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే ఆర్వో ప్లాంట్లను విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్నారు. గృహ అవసరాల కోసం అని బోర్డు ఏర్పాటు చేసుకొని వాటి నుంచి...

2లో

## రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను సందర్శించిన చైర్మన్



**నంద్యాల,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:**
పట్టణంలోని రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను ఇండియన్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ రెడ్ క్రాస్ రాష్ట్ర కోవాధికారి డాక్టర్.దగ్గుమాటి శ్రీహరిరావు, ఐ.ఎం.ఏ.రాష్ట్ర అధ్యక్షులు బాలరాజు ఆదివారం సందర్శంచారు.రెడ్ క్రాస్ అభివృద్ధికి వైద్యులు సహకరించాలని, రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల్లో వైద్యులు భాగస్వాములు కావాలని వారు పిలుపు నిచ్చారు. ఐఎంఏ రాష్ట్ర నాయకులతో పాటుగా నంద్యాలకు వచ్చిన వారు రెడ్ క్రాస్ సేవల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులను నంద్యాల జిల్లా రెడ్‌క్రాస్ కమిటీ చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ డాక్టర్.మమతారెడ్డి, సెక్రటరీ వజ్రాల శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు అరుణకుమారి,ఉస్మాన్‌బాష ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ బృందాన్ని కూడా సన్మానించారు.

## 4 నూతన కోర్టుల ప్రారంభం



**నంద్యాల, ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి :**
నంద్యాల పట్టణంలో కోర్టుల సముదాయములో నూతనంగా మంజూరు అయిన 4 కోర్టుల భవనాలను హైకోర్టు న్యాయమూర్తులు హరిహరనాదశర్మ, కృష్ణమోహన్, శ్రీనివాసరెడ్డిలు అట్టమాసముగా కోర్టులను ప్రారంబించారు.ఇటీవల న్యాయ శాఖ నంద్యాలకు 4 కోర్టులను మంజూరు చేసింది.. వాటిని ప్రారంభించడానికి హైకోర్టు న్యాయమూర్తులు మగ్గురు అదివారము నంద్యాలకు చేరుకున్నారు. వారిని స్టేట్ అథిదిగృహములో జిల్లా సర్వోన్నతాదికారి కలెక్టరు రాజకుమారి మద్యహ్నాము మర్యాద పూర్వకముగా కలిసి పుష్పగుచ్ఛము అందించారు. అనంతరము న్యాయమూర్తులు కోర్టులను ప్రారంబించానికి వెళ్లారు అక్కడ వారికి అచారము ప్రకారము బారీ స్వాగతము లబించింది.అనంతరము వారు నూతన కోర్టుల భవనాలకు గుమ్మడి కాయ దిష్టితీసి రిబ్బన్ కట్ చేశారు. అటుతర్వాత భవనాల్లో సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. హిందు దర్మశాస్త్రం, ముస్లీంమతం, క్రైస్తవ మత అన్ని మతాలకు సంబందించిన గురువలు వచ్చిన ప్రార్ధనలు చేసి న్యాయమూర్తులను అవీర్వదించారు.



## దారుణ హత్య..!

**నంద్యాల, ఏప్రిల్ 19, ప్రభాతవార్తప్రతినిధి :**
నంద్యాల జిల్లాలోని కొత్తపల్లె వద్ద దారుణంగా వ్యక్తిని హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నంద్యాల జిల్లా బండిఆత్మకూరు గ్రామానికి చెందిని షేక్ కరిముల్లా(28)ని యన్.కొత్తపల్లె, బీమవరము గ్రామాల మద్య వెంటగడి వేటాడి కత్తులతో నరికి అతిదారుణంగా హత్య చేశారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు బార్య తరుపు న బందువుల అనుమానము వ్యక్తం చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.సమాచారము అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



# కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్‌లో.. అనుమానాస్పద మృతి

– కుటుంబ సభ్యుల్లో ఆగ్రహం

**బనగానపల్లె, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్‌లో అనుమానాస్పద స్థితిలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతుడు బెలుం సింగవరం గ్రామానికి చెందిన దొమ్మరి వెంకట సుబ్బయ్య (38)గా గుర్తించారు. ట్రాక్టర్ చోరీ కేసులో భాగంగా కొలిమిగుండ్ల పోలీసులు నిన్న ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే రాత్రి సమయంలో పోలీస్ స్టేషన్‌లోనే వెంకట సుబ్బయ్య మృతి చెందడం పలు అనుమానాలకు తావిస్తోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆవుకు



ప్రభుత్వ ఆసుపత్రి కు తరలించారు. ఈ ఘటనపై మృతుని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంకట సుబ్బయ్య మృతి పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తూ పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. కొలిమిగుండ్ల సీఐ వివరణ మేరకు చోరీ కేసులో అరెస్ట్ అయిన ముద్దాయి తెల్లవారుజామున 3 గంటలకు బాత్రూంకు అని పోయి ఉరి వేసుకోవడం జరిగిందని ఈ విషయం అతనితో చోరీ తో పాల్గొన్న తేజ గమనించి అక్కడ ఉన్న సెంట్రీకి చెప్పారు మృతిని భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు మాకు ఎటువంటి అనుమానం లేదు నా భర్త మనస్థాపనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని భార్య లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు

## బనగానపల్లె త్రాగునీటి సమస్యలపై..
# ఉన్నత స్థాయి సమీక్ష

- ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశం

**బనగానపల్లె, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**
నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యలపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ ఆవరణలో ఉన్న పొదుపు భవనంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శులు, ఆర్డబ్ల్యూఎస్ డీఈలు, ఎస్ఈలు, డీఈఓలు, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. వేసవి కాలంలో గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాలు ఒక్కసారిగా తగ్గిపోవడం, బోర్లకు మరమ్మత్తులు అవసరం కావడం వంటి పరిస్థితులు తలెత్తే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. పాడైపోయిన బోర్లను తక్షణమే మరమ్మత్తులు చేసి పునరుద్ధరించాలని, ఇందుకు అవసరమైన నిధులను సమకూర్చుకోవాలని అధికారులకు ఆదేశించారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామాల వారీగా పరిస్థితిని సమీక్షిస్తూ, స్థానిక సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకురావాలని



అధికారులను సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి నాణ్యతను తరచూ పరీక్షించాలని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే ఎలాంటి సమస్య వచ్చినా ఒకటి రెండు రోజుల్లో పరిష్కరించవచ్చని మంత్రి పేర్కొన్నారు. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజు డిప్యూటీ ఎంపీడీవో సురేంద్ర నాథ్ యాదవ్ ఆర్డబ్ల్యూఎస్ డీఈ మధుసూదన్ పంచాయతీరాజ్ డిఈ నాగ శ్రీనివాసులు ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు సాయి కృష్ణ కరిముల్లా హరి సాయి కుమార్ అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కడ్లేమాగి ఎస్ఎస్ ట్యాంకు సరఫరా లోపం

- కాలనీల్లో తీవ్ర ఇబ్బందులు
- గ్రామంలో పర్యటించిన అధికారులు

**హొళగుంద, ఏప్రిల్ 19, ప్రభాతవార్త;**
గ్రామ శివారులో ఉన్న కడ్లేమాగి గ్రామంలోని



ఎస్ఎస్ ట్యాంకు ద్వారా హొళగుంద గ్రామంతో పాటు మండలంలోని మరిన్ని గ్రామాలకు ఎస్ఎస్ ట్యాంకు ద్వారా నీరు అందాల్సి ఉంది. అయితే గ్రామంలోని పలు కాలనీలకు తాగునీరు సరఫరా జరుగుతున్నప్పటికీ ప్రస్తుతం తీవ్ర అంతరాయం ఏర్పడింది. గ్రామంలోని కొన్ని కాలనీలకు 20 రోజులకొకసారి మాత్రమే నీరు అందుతున్న పరిస్థితి నెలకొందని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని నీటి సమస్య రోజురోజుకీ ముదురుతుండడంతో శనివారం గ్రామస్తులు సహనం కోల్పోయి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మహిళలు, వృద్ధులు కూడా పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. తాగునీరు లేక రోజువారీ జీవితం కష్టంగా మారిందని, తక్షణమే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డీపీఓ భాస్కర్,



డీఎల్‌పీఓ తిమ్మక్క, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పద్మజలు సమస్యపై విచారణ చేపట్టి, తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నీటి సరఫరా వ్యవస్థలో ఉన్న లోపాలను సరిచేసి క్రమం తప్పకుండా నీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అయితే అధికారుల హామీలపై గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తూ సమస్య త్వరగా పరిష్కారం కానట్లయితే మళ్లీ ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి, ఎంపీపీ తనయుడు ఈసా, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామ్‌లీలా, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ కోసం.. ప్రజల ఎదురుచూపులు..!

: అతిపెద్ద మండలంలోనూ సదుపాయం కరువు

**కౌతాళం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**
కర్నూలు జిల్లా అతిపెద్ద మండలంగా పేరు గాంచిన కౌతాళంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు కాకపోవడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదలకు తక్కువ ధరలో భోజనం అందించేందుకు ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో, కౌతాళం వంటి పెద్ద మండలంలో ఈ సదుపాయం లేకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. పక్కనే ఉన్న కోసిగి మండలంలో అన్నక్యాంటీన్ ఏర్పాటు చేయగా, కౌతాళంలో మాత్రం ఇప్పటివరకు ఏర్పాటు




చేయకపోవడం స్థానికుల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. మండల పరిధిలోని 32 గ్రామా పంచాయతీ నుంచి సామాన్య రైతులు ప్రజలు ప్రతిరోజూ వందలాది మంది పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తుండగా, తక్కువ ధరలో భోజనం అందించే సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని, కౌతాళం మండల కేంద్రంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

**నందికొట్కూరు,ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడుగా నియమితులైన రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసి జనార్ధన్‌రెడ్డిని నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య బనగానపల్లిలో మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు



తెలిపారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నియోజకవర్గంలోని పలు సమస్యలు ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిసింది.

# వేసవిలో ప్రకృతి ప్రసాదించిన దివ్య ఔషధాలు.. తాటిముంజలు..!

**– కూల్‌ఫ్రూట్స్ తాటిముంజలు.. – ఆరోగ్యానికి తాటిముంజలు ఎంతో మేలు..**



**గోనెగండ్ల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** ఎండాకాలంలో వేడిమిని తట్టుకోవడానికి కూల్‌ఫ్రూట్స్, తాటిముంజలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తాయని ఆయుష్ యూనాని డాక్టర్ యస్ఏయస్ ఖాద్రీ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ యస్ఏయస్ ఖాద్రీ మాట్లాడుతూ ప్రకృతిలో ఎన్నో వింతలు జరుగు తుంటాయని, దాని కారణంగా వచ్చే ప్రతి సమస్యకు విరుగుడు ఉండనే ఉంటుందని తెలిపారు. ఒక వైపు ఎర్రటి ఎండ మనుషులకు చెమటలు కక్కేలా చేస్తోందని, వడదెబ్బ ప్రతాపాన్ని చూపిస్తోందని చెప్పారు. దీని నుంచి బయటపడడానికి ప్రకృతి ప్రసాదించిన దివ్య ఔషధాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. వీటిలో మనకు వేసవిలో గుర్తుకు వచ్చేవి పుచ్చకాయలు, తాటిముంజలు, కొబ్బరినీళ్లు. ఇవి ఎండాకాలంలో ప్రజలు నీరసపడకుండా తక్షణ ఉపశమనం ఇస్తాయన్నారు. తాటిముంజలను వేసవిలో జనం తినడానికి చాలా ఇష్టపడతారని, వేసవిలో మాత్రమే తాటముంజలు లభిస్తాయని తెలిపారు. వేసవిలో విరివిగా లభించే వీటి వల్ల మేలు కలుగుతుందని, దాహార్తిని తగ్గించి శరీరానికి చల్లదనాన్ని అందిస్తాయని చెప్పారు. ఒక రకంగా చెప్పాలంటే తాటిముంజలను ఐస్ ఆపిల్ అంటారని, ఈఐస్ ఆపిల్‌లో బోలెడు హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయని తెలిపారు. ఇందులో ఐరన్, క్యాల్షియం, వంటివి పుష్కలంగా ఉంటాయన్నారు. తాజాగాఉంటే ఈ తాటినుంజలు జ్యూసీ లిచిఫ్రూట్‌లా ఉంటుందని, దీని తాజా లేలేత కొబ్బరిబొండంలా బెస్ట్ కలిగి ఉంటుందని తెలిపారు. కాలిన గాయాలకు, మచ్చలకు, దద్దుర్లు వంటి సమస్యలను నివారించేందుకు తాటిముంజలను తీసుకొని గుజ్జులా చేసి, అందులో కొద్దిగా పాలపొడి కలపాలని, ఆ మిశ్రమాన్ని ముఖానికి పూతలా రాసుకోవాలని చెప్పారు. కాసేపు అయ్యాక కడిగేయాలని, ఇలా తరచూ చేస్తుంటే చర్మం ప్రకాశవంతంగా మారుతుం దన్నారు. తాటిముంజల వల్ల అలసట తీరుతుందని, బెస్ట్ హెల్త్ బెనిఫిట్స్ తాటిముంజలు ఉంటాయని తెలిపారు. తాటిముంజలు తినడం వల్ల పొట్ట సమస్యలను నివారించడంలో, న్యాచురల్ ట్రీట్‌మెంట్‌గా సహాయ పడుతుం దన్నారు. అలసట, వేసవిలో ఇతర సీజన్‌ల కంటే ఈ సీజన్‌లో ప్రజలు ఎక్కువగా అలసటకు గురవుతుంటారని తెలిపారు. శరీరం నుంచి నీటిని కోల్పోవడం వల్ల వచ్చే నీరసం, వచ్చే అలసటను తాటిముంజలు నివారించి శక్తిని అందిస్తాయని చెప్పారు. జీర్ణ సమస్యలు నివారించడంలో ఎన్స్‌ట్రేల్ థేరపీగా వీటిని ఉపయోగిస్తారని వివరించారు.



## ప్రమాదంలో.. ప్రజారోగ్యం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** నీటిని ప్యూరిట్ ద్వారా శుద్ధి చేసి ట్యాంకర్లకు పంపుతున్నారు. కొందరు నేరుగా బోరు నీటినే క్యాన్లకు నింపుతున్నారు. దాన్ని లీటరు రూ.5, క్యాను రూ.20 నుంచి రూ.30 వరకూ అమ్ముతున్నారు. కొందరు నేరుగా ఇళ్లకే బబుల్స్ ద్వారా సరఫరా చేస్తున్నారు. ఒక్కో ప్లాంట్ రోజుకు దాదాపు రూ. 20 నుంచి 25 వేల వరకూ వ్యాపారం జరుగుతున్నట్లు అంచనా. ప్రభుత్వ నిబంధనలన్నీ పాటించి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే రూ.30 లక్షలకు పైనే ఖర్చవుతుంది. కానీ ప్రమాణాలు పాటించకుండా. ఎక్కువ మంది రూ.5 నుంచి రూ.7లక్షలు మాత్రమే వెచ్చించి ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. **ఒక్కదానికీ ఐఎస్ఐ గుర్తింపు లేదు..? :** పట్టణంలో అధిక సంఖ్యలో నీటి శుద్ధి కేంద్రాలు ఉండగా ఇతర పట్టణాలు, గ్రామాల్లో కూడ అధిక సంఖ్యలో నడుస్తున్నాయి. వీటిలో కొన్ని కేంద్రాలకు మాత్రమే ఆరంభంలో ఐఎస్ఐ గుర్తింపు తీసుకు ఉన్నట్లు సమాచారం. ఏటా రెన్యువల్ చేసుకోవాల్సి ఉంది. కానీ ఎవ్వరూ ఆ పని చేయలేదు. దీన్ని బట్టి ప్రస్తుతం పట్టణంలో ఉన్న ప్లాంట్లలో ఒక్కదానికి కూడా ఐఎస్ఐ ఐ గుర్తింపు లేదన్న విషయం అర్థమవుతుంది. **నిబంధనల ప్రకారం చేయాల్సింది ఇలా..! :** నీటిని శుద్ధి చేయాలంటే తొలుత ఇసుక ఫిల్టర్లోకి, అనంతరం కార్బన్ పిల్లర్లోకి పంపాలి. అక్కడ శుద్ధి చేసిన అనంతరం సాపానర్లోకి పంపి తర్వాత రెండు ఫిల్టర్ ద్వారా శుద్ధి చేసి ఆర్వో ప్లాంట్ కు చేర్చాలి. అక్కడ నుంచి రివర్స్ ఆస్మోసిస్ ద్వారా యూఎస్ఏ ల్యాంప్ నకు పంపి స్టెరిలైజేషన్.. అనంతరం ఓజోనైజేషన్ చేయాలి. తర్వాత నీటిని ట్యాంకులకు నింపాలి. అక్కడ నీరును 24 గంటల వరకు నిల్వ ఉంచిన తర్వాత వినియోగించాలి. ప్లాంట్ చుట్టూ పరిశుభ్రమైన వాతావరణం ఉండాలి. ప్రతి ఆరునెలలకు ఒకసారి ఆహార భద్రత అధికారులు ప్లాంట్ ను తనిఖీ చేసి ధృవీకరణ పత్రం మంజూరు చేయాల్సి ఉంది. వాటర్ ప్లాంట్ కు ఐఎస్ఐ అనుమతి తప్పనిసరి. ప్రాథ మిక అనుమతి కోసమే రూ.3 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రతి సంవత్సరం రూ.80 వేలు కట్టి రెన్యువల్ చేసుకోవాలి. ప్రతి కేంద్రం లోనూ నీటి పరీక్షల కోసం మైక్రో బయాలజీ కెమిస్ట్రీ ల్యాబ్‌లు, ఏసీ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలి. కానీ అక్కడక్కడా ఒకటిరెండు చోట్ల తప్ప ఎక్కడా ప్రమాణాలు పాటించడం లేదన్న విమర్శలున్నాయి. **ప్రజల ఆరోగ్యంపై ప్రభావం..! :** ప్రజలు శుద్ధి జలం అనుకొని ప్రతి రోజూ తాగు తున్న నీటి ద్వారా తెలియకుండానే అనారోగ్యం బారిన పడుతున్నారని వైద్యులు సూచిస్తున్నారు. కనీస ప్రమాణాలు పాటించకుండా నేరుగా క్యాన్లలో నింపిన బోరు నీటిని అమ్మడం ద్వారా పలు ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఎక్కువ రోజులు నిల్వ ఉన్న నీటిని తాగితే మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాల బారిన పడతారు. ప్రధానంగా తాగునీటి ద్వారా ఉత్పన్నమయ్యే బాక్టీరియా కిడ్నీలపై ప్రభావం చూపుతుంది. అందులో అభివృద్ధి చెందే ఫం గస్ వలన లివర్, జీర్ణకోశ వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. ఉదర సంబంధ వ్యాధులతోపాటు కీళ్లనొప్పులు వచ్చే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో బోరు వాటర్ ను నేరుగా ట్యాంకులకు నింపి విక్రయిస్తున్నారు. ఆ నీటిని తాగిన వారి ఆరోగ్యం క్షీణించే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు నీటి విక్రయ కేంద్రాలపై తనిఖీలు విస్తృతం చేసి సురక్షిత నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **(మామూలు) గా స్పందిస్తున్న అధికారులు..! :** తాగునీటి ప్లాంట్లను ఆహార భద్రత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సి ఉండగా ఆ ఊసే కరువైంది. గతంలో మునిసిపాలిటీలలో ఫుడ్ ఇన్స్పెక్టర్ల పేరుతో ప్రత్యేక అధికారులు ఉండేవారు. ఆ బాధ్యతల నుంచి వారిని తప్పించి ఆహార భద్రత అధికారులకు అప్పగిం చారు. అయితే వారు మినరల్ వాటర్ ప్లాంట్లో లోపాలపై కనీస దృష్టి సారించకపోవడం విమర్శలకు తావిస్తోంది. వాటర్ ప్లాంట్ల నిర్వాహకుల నుంచి భారీ మొత్తాలు పుచ్చుకొని మిన్నకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ఉచితంగా టోపీలు పంపిణి



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఆవోపా మహిళ విభాగ్ శాశ్వత సేవా నిధి ఆధ్వర్యంలో ఆదివారం ఆళ్లగడ్డలో ఉచితంగా టోపీలు పంపిణి చేశారు. ఆవోపా సభ్యులు కొట్టి ప్రభాకర్‌రావు తల్లి దివంగత రామలక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఆమె మనుమరాలు మీనా సింధు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రూ.10 వేల విలువగల టోపీలను చిరువ్యాపారులకు, పేదవారికి, రిక్షావారికి, హమాలీలకు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఆవోపా మహిళా విభాగం అధ్యక్షురాలు కొట్టి సుజాత, సెక్రెటరీ టంగుటూరు లక్ష్మీ, సునంద, ట్రెజరర్ ఆకుతోట కాత్యాయని, జాయింట్ సెక్రెటరీ చాటకొండ శ్రీదేవి, వైస్ ప్రసిడెంట్ గంగిశెట్టి పద్మజవలి, నల్లగట్ల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్తా

**– ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి**



**హొళగుంద, ఏప్రిల్ 19, ప్రభాతవార్త;** ఆలూరు నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కరించి, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. ఆదివారం టీడీపీ వాల్మీకి యువ నాయకుడు దిడ్డి తిక్కస్వామి వివాహం హొళగుందలోని ఎస్.ఆర్.ఫంక్షన్ హాల్లఓ జరిగింది. ఈ వివాహానికి ముఖ్య అతిథిగా ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. కలకాలం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనదృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న వారిలో తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, హొళగుంద మండల కన్వీనర్ తుంబలం తిప్పయ్య, హొళగుంద సింగిల్ విండో చైర్మన్ హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదరి ్శ అబ్దుల్‌సుభాన్, టీడీపీ సీనియర్‌నాయకుఉ కోనేరు దుర్గయ్య, మాజీ మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షుడు బి.జె.పంపాపతి, సీనియర్ నాయకులు దిడ్డి వెంకటేష్, టీడీపీ హొళగుంద మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిన్నహ్యాట అశోక్, టీడీపీ సీనియర్ నాయకులు తోక వెంకటేష్, ఎర్రిస్వామి, గిరి, హొళగుంద మండల తెలుగు యువత అధ్యక్షులు బకాడి వీరేష , ఆలూరు వలి, ఎల్లార్తి మల్లికార్జున, 43వ బూత్ కన్వీనర్ మల్లి, హొళగుంద సోషల్ మీడియా ఖాదర్, ఐటీడీపీ 45వ బూత్ కన్వీనర్ హనుమంతు (జార్జ్) తదితరులు పాల్గొన్నారు.

## వృథాగా పడి ఉన్న మున్సిపల్ మరుగుదొడ్డి

**– పట్టించుకోని మున్సిపల్ కమిషనర్**



**ఆదోనిలీగల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త;** ఆదోనిలో ప్రధాన రోడ్డు అయిన ఎమ్మిగనూరు సర్కిల్‌లో కంట్రోల్ రూమ్ దగ్గర ఓ మున్సిపల్ మరుగుదొడ్డి ఏర్పాటు ేఏశారు. మరుగుదొడ్డి ఏర్పాటు చేసిన దాదాపు మూడు సంవత్సరాలు కావొస్తున్నా ఇంతవరకు మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ కానీ, మున్సిపల్ కమిషనర్ గానీ ఆ మరుగుదొడ్డిని పర్యవేక్షణ చేసిన దాఖలాలు లేవు. ఆదోని డివిజన్‌లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు, పట్టణ ప్రజలకు కూడా ఈ మరుగుదొడ్లు ఉపయోగపడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. నాయకులు, పాకులు సక్రమంగా లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఆదోని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం స్పందించి ఆ మరుగుదొడ్లను తక్షణమే ప్రజలకు ఉపయోగకరంగా మార్చాలని కోరుతున్నారు.

## ఎండలు బాబోయి.. ఎండలు

**– రహదారులు నిర్మానుష్యం..**



**గోనెగండ్ల, ఏ ప్రిల్ 19, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఎండలు మండుతున్నాయి. ఎండలు మండిపోతున్నాయి. మధ్యహ్నం 11.30దాటితే జనం ఆరుబయటకు రావడం మానేశారు. ఎండ తీ వ్రత 40 డిగ్రీలు దాటి పోతుంది. దీంతో ప్రధాన వీదులు నిర్మాణుషంగా మారిపోయాయి. మధ్యాహ్నం 12 గంటలకు వీధులలో జనంతో పాటు పశుపక్షాదులు కూడా తిరగడం లేదు. కూల్‌డ్రింక్స్, చెరుకురసం దుకాణాల దగ్గర మాత్రం జనం రద్దీ కనిపిస్తోంది. ఈనెల చివరికి ఎండ తీవ్రత ఎంత ఉంటుందో అని జనం ఆందోళన చెందుతున్నారు.

**– వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి :** రంగా రవళి, ప్రభత్వవైద్యురాలు గోనెగండ్ల.

వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ వైద్యురాలు రంగరవళి అన్నారు. వేసవిలో ప్రజలు ఆరోగ్యసూత్రాలను తప్పక పాటించాలన్నారు. ప్రస్తుతం 40డిగ్రీల నుంచి 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయన్నారు. వేడి వడ గాలులు కారణంగా వడదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయన్నారు. పని చేసే వారు ఉదయం 6 గంటల నుంచి 11 గంటల లోపు పనులు పూర్తి చేసుకోవాలని కోరారు. స్థానిక ఆరోగ్య కేంద్రాలలో, ఆరోగ్య ఉపకేంద్రాలలో ప్రజల కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధాంగా ఉంచామన్నారు.

## బెట్టింగులతో భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

**– ఆపద్బాంధవ సేవా సమితి వ్యవస్థాపకుడు చొక్కా సునీల్‌కుమార్**



**మద్దికెర, ఏప్రిల్ 19, ప్రభాతవార్త;** క్రికెట్ ప్రియులు క్రికెట్‌ను వినోదం కోసం మాత్రమే చూడాలని జూదం కోసం కాదు అని ఆపద్బాంధవ సేవా సమితి వ్యవస్థా ్ధకుడు చొక్కా సునీల్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మద్దికెర మండలంలోని యువకులకు అవగాహన కల్పించారు. బెట్టింగులతో భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని, బెట్టింగ్ ఆడినా, ఆడిపించినా చట్టరీత్యా నేరమన్నారు. బెట్టింగులతో నష్టపోతే ఆర్థికగా కుంగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ముఖ్యంగా యువత బెట్టింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు.

## శరవేగంగా సాగుతున్న అడ్డవాగు వంతెన పనులు..



**చాగలమర్రి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చాగలమర్రి సమీపంలో గల పాత గోపాయ పల్లె వస్తాలోని అడ్డవాగు వంతెన నిర్మాణపు పనులు శనివారం నుండి శరవేగంగా సాగుతున్నాయి. రైతులకు అనుకూలంగా ఉండేందుకు, వర్షపు నీరు వృధాగా వెళ్లకుండా వంతెన కింద వెళ్లేందుకు వీలుగా ఉండేందుకు ఆళ్లగడ్డ శాసన సభ్యులు అఖిలప్రియ కు తెలియజేయగా స్పందించిన ఎమ్మెల్యే ప్రణాళికలు సిద్ధం చేయించి పనులు చేసేందుకు నిధులు మంజూరు విషయమై రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు ఎంఎస్‌అన్సర్ భాష కృషి చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వర్షపు నీరు వృధా పోకుండా వంతెన ద్వారా వెళ్లేందుకు వీలుగా ఉంటుందని అన్సర్ భాషా తెలిపారు. రైతు, కార్మిక, కర్షక, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.

## గొడవలకు,అల్లర్లకు దూరంగా ఉండాలి..



**చిప్పగిరి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారిపై నైనా చర్యలు తప్పవని చిప్పగిరి ఎస్సై సీవీ నరసింహులు హెచ్చరించారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నరసింహులు మాట్లాడుతూ గ్రామాలలో అల్లర్లు, గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తే సహించబోమన్నారు. చెడు అలవాట్లకు స్వస్తి పలికి తమ పిల్లలను పాఠశాలకు పంపడంలోనూ, పంటలు పండించడంలోనూ దృష్టి సారించాలని పేర్కొన్నారు. అందరితో పాటు సమానంగా పరివర్తన చెంది కుటుంబ సభ్యులతో కలిసి సుఖ, సంతోషాలతో జీవనం సాగించాలని వివరించారు.

## స్పోర్ట్స్ హాస్టల్ నోటిఫికేషన్ విడుదల చేయాలి



**కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా.(శాయి) స్పోర్ట్స్ హాస్టల్‌కు అడ్మిషన్ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని, కర్నూలు సెంటర్ ను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం టైక్వాండో క్రీడాకారులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కర్నూలు ఔట్ డోర్ స్టేడియం నుంచి ధర్మపేట నుంచి పాత ఎస్పీ ఆఫీస్, ఆర్ఎస్ రోడ్డు సర్కిల్ వరకు కొనసాగి అక్కడ నుంచి మరలా తిరిగి కర్నూలు చేయడానికి చేరుకుంది. ఈ ర్యాలీలో 200 మందికి పైగా క్రీడాకారులు, కోచ్‌లు, క్రీడాభిమానులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఔట్ డోర్ స్టేడియం వద్ద క్రీడా సంఘాల ప్రతినిధులు నాగరత్నమయ్య, సునీల్, వెంకటేష్, సతీష్, ఆరిఫ్ లు మీడియాతో మాట్లాడారు. ప్రతి ఏటా మార్చ్ లోపు శాయి స్పోర్ట్స్ హాస్టల్ కు అడ్మిషన్ నోటిఫికేషన్ వచ్చేది. ఈ సారి ఆలస్యం చేస్తున్నారు? కావాలనే నోటిఫికేషన్ ఇవ్వకుండా సెంటర్‌ను తిరుపతికి తరలించే కుట్ర జరుగుతోంది అని వారు ఆరోపించారు. రాయల సీమ జిల్లాల్లోని గ్రామీణ, పేద, మధ్యతరగతి క్రీడాకారులకు కర్నూలు శాయి సెంటర్ ఒక్కటే ఆధారమని, ఇక్కడ ఉచితంగా వసతి, భోజనం, కోచింగ్ అందుతుందని క్రీడాకారులు తెలిపారు. తిరుపతికి తరలిస్తే మాలాంటి వాళ్లం క్రీడలకు దూరం కావాల్సిందే. ప్రయాణ ఖర్చులు, వసతి భరించే స్తోమత మాకు లేదు" అని ఓ జాతీయ స్థాయి టైక్వాండో క్రీడాకారిణి గాయత్రి మాపోయింది. అడ్మిషన్ నోటిఫికేషన్ ఇవ్వకుండా శాయి సెంటర్‌ను తిరుపతికి తరలిస్తే రాయలసీమ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, నిరాహార దీక్షలకు కూడా వెనుకాడబోమని క్రీడా సంఘాల నేతలు ప్రభుత్వాన్ని, శాయి అధికారులను హెచ్చరించారు.

## హలో కార్మిక చలో తిరుపతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**ఆత్మకూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** హలో కార్మిక చలో తిరుపతి కార్యక్రమాన్ని ఈనెల 26 27 28 తేదీలలో తిరుపతిలో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర 18వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటిసియు సిపిఐ కార్యాలయంలో ఆదివారం ఏఐటీయూసీ వాల్ పోస్టులు విడుదల చేశారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శుల ఏ . బిసన్న, ఎస్. దూద్ పీర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము జరిగినది ఈ కార్యక్రమానికి సిపిఐ తాలూకా కార్యదర్శి టి . ప్రతాప్ ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఎం . ఇస్మాయిల్ జబివుల్లా మాట్లాడుతూ తిరుపతిలో జరుగు 18 రాష్ట్ర మహాసభలను ఈనెల 26 27 28 తేదీల్లో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే సమయం దగ్గర పడిందని కార్మికులు పోరాడి తెచ్చుకున్న 44 చట్టాలను ఇప్పుడున్న కేన్ద్ర ప్రభుత్వం నాలుగు నల్ల చట్టాలుగా మార్చి కార్మికులను ఇబ్బందికరమైన చట్టాలు తీసుకురావడం పద్ధతి కాదని కార్మిక లోకం తలుచుకుంటే బిజెపి ప్రభుత్వం భూస్థాపితం అవుతారని అంతేకాకుండా. మొన్న పార్లమెంటులో ఓటింగ్ పద్ధతిలో జరిగిన డిలిమినేషన్ (తిప్పి కొట్టిన) విగిసిపోయిన కేంద్రానికి ఇంకా బుద్ధి రాలేదని డిలిమిటేషన్ ముసుగులో కేంద్రం ప్రభుత్వం కొత్తగా ఆడుతున్న డ్రామా ఇది పేరుకే మహిళా బిల్లు అని అసలు మహిళా బిల్లు కాదే కాదని మహిళా బిల్లు ముసుగులో కేంద్రం స్వార్థంతో కూడిన బిల్లు అని డి లిమిటేషన్ బిల్లు పెట్టుకుని దేశాన్ని సర్వనాశనం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని పార్లమెంటులో ప్రతిపక్షాలు మిత్రపక్షాలు బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పినా సిగ్గు రాలేదని ఇలాగనే కొనసాగితే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని దేశ ప్రజలు కార్మికులు అంతా గమనిస్తున్నారని. కార్మికులు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అంతేకాకుండా కేంద్రానికి వత్తాసు పలుకుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా తగిన గుణపాఠం చెప్తారని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించడం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్. అహమ్మద్ హుస్సేన్ ఏఐటీయూసీ కేజీ రోడ్డు హమాలి నాయకులు లల్లు, అతవుల్లా, రౌఫ్, సిద్దయ్య, యాకుబ్, ఖాజా మోహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## డి లిమిటేషన్ బిల్లు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం..




**డోన్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** ఆదివారం స్థానిక నక్కి రామన్న భవనములో విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ డీలిమిటేషన్ బిల్లు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని నియం తృత్వాన్ని ప్రజాస్వామ్యం ఓడించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగ నాయుడు అన్నారు. నిన్న పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం మోడీ అమిత్ షా ద్వయం నియంతృత్వంగా డీలిమిటేషన్ బిల్లు ప్రవేశపెట్టడం దాన్ని ప్రతిపక్షాలు అన్ని ఏకమై బిల్లును ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడినారని అన్నారు. డీ లిమిటేషన్ బిల్లు దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్రమైన ముప్పుగా నిలుస్తుందని అన్నారు. ప్రజల ప్రతినిధిత్వాన్ని సమానంగా కలిపించాల్సిన ప్రక్రియను రాజకీయ లాభాల కోసం వక్రీకరించే ప్రయత్నం గా ఈ బిల్లు కనిపిస్తుందని ఎద్దేవ చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియ అనేది జనాభా ఆధారంగా నియోజవర్గాలను పునర్వ్యవస్థీకరించడం కోసం ఉండాలి అయితే ఈ బిల్లు ద్వారా కొన్ని రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి అన్నారు. ముఖ్యంగా దక్షిణ భారత రాష్ట్రాలపై వివక్ష చూపుతూ ఉత్తర భారత రాష్ట్రాలకు రాజకీయంగా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కుట్ర అన్ని వారు అభివర్ణించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు సమాన విలువ కలిగి ఉండాలి కానీ ఈ బిల్లు అమలు అయితే ప్రాంతాల మధ్య అసమానతలు మరింత పెరిగి సమస్యలు ఎంత గాను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. సిపిఐ తరపున మేము ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకోకుండా పారదర్శకత లేకుండా ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవడం ఆ ప్రజాస్వామ్య మిక్యమన్నారు మహిళా బిల్లును 2023 లోనే పార్లమెంటు ఆమోదం పొందిందని మళ్లీ నేడు పునర్విభజన పేరుతో మహిళ బిల్లును ఉపసరించుకోవడం వెనకాల బిజెపి అసలు కుట్ర ఉందన్నారు. మహిళా రిజర్వేషన్లు అడ్డుకోవడమేనని కావున బిజెపి చేసే అబద్ధపు ప్రచారాన్ని అడ్డుకోవాలని తెలిపారు .రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుకు తాన అంటే తందాన అనే విధంగా చంద్రబాబు నాయుడు ప్రచారం చేస్తున్నాడు రాష్ట్ర ప్రజలంతా బిజెపికి మద్దతు వద్దంటే బిజెపి ప్రభుత్వం పొత్తు పెట్టుకుంటే రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తాయి ఇప్పటికే నిరుద్యోగం పెరిగి పోతూఉందని, రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు రాష్ట్రానికి అనేక నిధులు ఇస్తారు మన రాష్ట్రం అభివృద్ధి బాటలో ముందు ఉంటామని ప్రజలందరూ కి మాయమాటలు చెప్పి ఈరోజు బిజెపి ప్రభుత్వం ఏక పక్షంగా నిర్ణయాలను అమలు చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి సీట్లు కాపాడుకోవడానికి అనుకూలంగా మాట్లాడుతున్నారు .దక్షిణ రాష్ట్రాలకు శాపంగా మారుతున్న డీలిమిటేషన్ సిపిఐ పార్టీగా మేము వ్యతిరేకిస్తున్నాం ఒకపక్క మహిళలను చట్టసభలకు ఎక్కువ శాతం పంపించే నిర్ణయం మేం తీసుకున్నామని నరేంద్ర మోడీ అనేక ప్రచారాలు చేస్తున్నారు కమ్యూనిస్టు పార్టీలు మహిళలకు సమానగా రిజర్వేషన్ కల్పించాలని అనేక పోరాటాలు చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ ఉంది ఈరోజు మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకొస్తున్నామని గొప్పలు చెబుతున్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోని ఉంటాయని వారన్నారు ఈ కార్యక్రమంలో సుంకయ్య, రాధాక్రిష్ణ, మోటారాముడు, బి నారాయణ పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాదమే ఇప్పటి యుద్ధనీతి..

## : ప్రముఖ కవి హెచ్ ఆర్ కే



**కర్నూలు సిటీ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** నెత్తుటి దాహం తీరని సామ్రాజ్యవాదమే ఇప్పటి యుద్ధనీతి అని ప్రముఖ కవి హెచ్ఆర్ కే అన్నారు. ఆదివారం ఉదయం పాత బస్టాండ్ బావర్చి ఫంక్షన్ హాల్ లో కవి చౌశా రచించిన మండుతున్న మట్టి తల్లి పుస్తకావిష్కరణ కార్యక్రమానికి విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇరిగినేని పుల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజకీయానికి కవిత్వానికి సంబంధం ఏమిటి అన్న ప్రశ్న తలెత్తినప్పుడు రాజకీయ కవిత్వమే కవికి ఆసరా అని, రాజకీయాలకు అతీతంగా కవి ఉండలేడని ప్రపంచ పరిణామాల్ని గమనిస్తూ కవిత్వం రాయడం వల్ల కవి పాత్ర క్రియాశీలకం కావాలని అన్నారు. పాలస్తీనా కవి చెప్పినట్లు యుద్ధ విమానాలు నిశ్శబ్దం పాటిస్తే కవిత్వం రాస్తానన్నమాట వర్తమానంలో జరుగుతున్న యుద్ధానికి సంకేతం అన్నారు. రాజకీయం బట్టలు విప్పి మణిపూర్లో ఊరేగుతుంటే కవిత్వం ఏమని రాయను అన్న నిరసన కూడా గొప్ప కవిత్వం అన్నారు. కవి చౌశా మట్టిమండడం ఈ కవిత్వంలో చూపించాడని అన్నారు. ప్రపంచ పరిణామాల్ని కళ్లకు కట్టినట్లు చూపించడంలో విజయవంతమయ్యాడని వర్తమాన సమాజానికి తెలియజేయడంలో తన పాత్ర అమోఘమని అన్నారు. కోడుమూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ తబ్రేజ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పరిణామాలు చూస్తుంటే ఆందోళనకరంగా ఉందని హింస యుద్ధం వల్ల ప్రపంచానికి నష్టమే తప్ప లాభం లేదని అన్నారు. ఆధిపత్య ఆకాంక్ష ఈ ప్రపంచానికి సరికాదని అన్నారు. ఏపీ హాస్పిటల్స్ నర్సింగ్ హోమ్స్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ కర్నూలు నుండి ఒక కవి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కవిత్వం రాయడం గొప్ప విషయమని ఈ నిరసన విశ్వవ్యాప్తమవ్వాలని సంకల్పించారు. కవి అజీజ్ మాట్లాడుతూ వర్తమాన ప్రపంచం సంక్లిష్టంగా ఉందని ఈ సంక్లిష్ట పరిస్థితుల్లో కవులు సమాయత్తమై యుద్ధోన్మాదం పై కవిత్వం రాయాలని అన్నారు. వనపర్తి జిల్లాకు చెందిన ప్రముఖ కవి జనజ్వాల మాట్లాడుతూ సామ్రాజ్యవాదం మానవ జీవితాలను అతలాకుతలం చేస్తుందని కవి చౌశా ఈ కవిత్వంలో నిరూపించాడని అన్నారు. కవి జంధ్యాల రఘుబాబు మాట్లాడుతూ పట్టణ పౌర సంక్షేమ సంఘం అనేక సాహిత్య కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందని సంఘంగా ప్రపంచ పౌర సంక్షేమ సంఘం ఆవిర్భవించాలని ఆకాంక్షించారు. సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ మాట్లాడుతూ యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా వేలాదిమంది ప్రాణాలు కోల్పోతుంటే సామ్రాజ్యవాద దేశాలు ఇంకెంతమందిని చంపాలో అని లెక్కలు పెట్టుకుంటున్నారని అన్నారు. ప్రపంచ శాంతిని కోరుకోవాల్సిన దేశాధినేతలు ప్రపంచాన్ని నెత్తుటితో తడిపేస్తున్నారని దానికి గాజానే ఉదాహరణ అని అన్నారు. గాజాలో ఇప్పటికి 38 వేల మంది చనిపోయారని ఇరాన్ యుద్ధంలోనూ చనిపోతూనే ఉన్నారని ప్రపంచ పోలీసుగా వ్యవహరిస్తున్న అమెరికా దుర్మార్గాలకు ఇది నిదర్శనం అని అన్నారు. అనంతరం అతిథులను జ్ఞాపికలతో సత్కరించారు. సభకు ప్రముఖ ప్రగతిశీల రచయిత్రి జయ హాజరయ్యారు. సభ ప్రారంభానికి ముందు నందిఅవార్డు గ్రహీత మహమ్మద్ మియా చైతన్య గీతాన్ని ఆలపించారు. సభలో విరసం నాయకులు నాగేశ్వరచారి, సాహితీ స్రవంతి నాయకులు ఆకెపోగు నాగరాజు, పార్వతయ్య, అరసం నాయకులు సయ్యద్ జహీర్ అహ్మద్, కవులు గౌరెడ్డి హరిచంద్రరెడ్డి, తెలుగు వెంకటేష్, రాంచంద్ తదితరులు పాల్గొన్నారు.

## 3 టౌన్ పోలీస్ స్టేషన్ ముందు చలివేంద్రం ప్రారంభం



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** ఈ రోజు సాయంత్రం కర్నూలు 3 టౌన్ పోలీస్ స్టేషన్ ముందు చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీఐ డా. పి. శేషయ్య ఎస్ఐలు చంద్రశేఖర్ రెడ్డి, బాలనరసింహులు, శ్రీనివాసులు, రాజేంద్ర ప్రసాద్ మరియు పోలీసు సిబ్బందితో కలిసి రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అంగన్వాడీ కేంద్రాలకు

## మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలి

**: ఏపీ అంగన్వాడి అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలిత**



**వెల్దుర్తి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాలకు మే నెల అంతా సెలవులు ఇవ్వాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆదివారం మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లకు ఎలాంటి అదనపు పనులు ( వివిధ రకాల సర్వేలు) అప్పగించరాదన్నారు . రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలలో గత 50 సంవత్సరాల నుండి, గ్రామీణ, పట్టణ, పేద బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన, గర్భవతులు, బాలింతలు, వీ నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు సేవలు, ఉద్దేశాలు నెరవేర్చే దిశలో, అతి తక్కువ గౌరవ వేతనాలతో పనిచేయి స్తున్నప్పటికీ, నేటి వరకు వేతనాలు పెంచకుండా, రోజురోజుకు విపరీతమైన పని భారం పెంచుతున్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలలో 41,42 డిగ్రీలు దాటి ఎండలు విపరీతంగా ఉన్నాయి. హైస్కూల్స్ , ఎలిమెంటరీ స్కూల్స్, కాలేజీలు ఏప్రిల్ నెల 24వ తేదీ నుండి విద్యాశాఖ సెలవులు ప్రకటించారన్నారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులు, 3 నుండి 5 సంవత్సరాలలోపు చిన్నారులు. వీరికి రెండు సంవత్సరాల నుండి, మన పొరుగు రాష్ట్రాలైనటువంటి తెలంగాణ, కర్ణాటక ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాలకు మే నెల అంతా వేసవి సెలవులు ఇస్తున్నారన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం, మన చిన్నారుల విషయంలో ఆలోచించకుండా అంగన్వాడి చిన్నారులకు మాత్రం పోయిన రెండు సంవత్సరాలు ఆఫ్ డే స్కూల్స్ నిర్వహిస్తున్నది. ఈనెల 10వ తేదీన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణిగారిని మరియు శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ గారి సూర్య కుమారి గారిని , కలిసి వేతనాల పెంపు, మే నెల అంతా వేసవి సెలవులు కంపల్సరీ ఇవ్వాలని పొరుగు రాష్ట్రాల బి వీ లను పరిగణలోకి తీసుకొని, వెంటనే ఆంధ్ర ప్రదేశ్ లో, అంగన్వాడి చిన్నారులకు టేకు హోమ్ రేషన్ తో, మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలని, వారిని కలిసి ప్రస్తావించడం జరిగింది. వారేమో సీఎం గారి దగ్గర ఫైలు పెట్టామని, ఫైల్ ప్రాసెస్ లో ఉందని అప్పుడు చెప్పారు. ఇప్పటికీ ఆ ఫైల్ కు సంబంధించి క్లారిటీగా మే నెల సెలవులు ప్రకటించలేదు. తక్షణమే ముఖ్యమంత్రివర్యులు, శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి గారు, ప్రిన్సిపల్ సెక్రెటరీ సూర్యకుమారి మేడం గారు, అంగన్వాడి చిన్నారులను దృష్టిలో ఉంచుకొని, మే నెల అంతా వెంటనే సెలవులు ప్రకటించాలని, మరియు అంగన్వాడి వర్కర్లకు హెల్పర్లకు సంబంధించి, అదనపు పనులు చెప్పరాదన్నారు.

# శాంతిభద్రలతకు విఘాతం కల్గిస్తే చట్టప్రకారం చర్యలు - ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర



**పగిద్యాల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** శాత్రిభద్రతలకు విఘాతం కల్గిచేవారిపై చట్టప్రకారం చర్యలు తప్పవనీ ముచ్చుమర్రి ఎస్ఐ కే.నరేంద్ర హెచ్చరించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పగిద్యాల మండలం సంకిరేణిపల్లెలో ఆదివారం ముచ్చుమర్రి ఎస్ఐ ఆధ్వర్యంలో కార్డన్-సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అను మానితుల ఇండ్లల్లో సోదాలు నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన చిన్న నర్సింహులు వద్ద నుండి 20 మెక్‌డోవెల్స్ క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రశాంతమైన గ్రామాలలో అశాంతిని సృష్టిస్తే చర్యలు తప్పవన్నారు. తాము చేసేపనులు ఎవ్వరికి తెలివనీ అనుకుంటే పప్పులో కాళ్లేసినట్లేనన్నారు. ప్రతి గ్రామంలో ప్రత్యేకనిఘాను ఏర్పాటు చేశామనీ ఎవ్వరు ఏమి చేసేది క్షణాలలో తమకు సమాచారం అందుతుందన్నారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమనీ వాటిని ప్రోత్సహించినవారు అందుకు బాధ్యులు అవుతారన్నారు. ద్విచక్రవాహనం దారులు తప్పనిసరిగా హెల్‌మెట్ ధరించాలనీ, ఆటోడ్రైవర్లు పరిమితి మించి ప్రయాణికులను తరలిస్తే చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా వాహనానికి సంబంధించిన లైసెన్స్ కలిగివుండా లన్నారు. మహిళల రక్షణ కోసం శక్తియాప్ వుందికావున వినియోగించుకోవాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా వుండాలనీ పలు అంశాలగురించి గ్రామ ప్రజలకు ముచ్చుమర్రి ఎస్ఐ కే.నరేంద్ర అవగాహన కల్గించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బందితోపాటు గ్రామప్రజలు పాల్గొన్నారు.



## కార్మిక పోరాటాలను ఉద్భతం చేస్తాం



**నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను ఉదృతం చేస్తామని సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు అన్నారు. ఆదివారం నంద్యాలలోని ఎన్‌జివో కాలనీలోని కో-ఆపరేటీవ్ కమ్యూనిటీ హాలులో జరుగుతున్న సిఐటియూ రాష్ట్ర మహాసభ ప్రాంగణంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతు గత మూడు రోజులపాటు జరిగిన మహాసభలో 80 మంది చర్చలో పాల్గొన్నారని, రాబోయే మూడు సంవత్సరాలు కార్మికవర్గ స్థితిగతులు మెరుగుపడేందుకు పెద్ద ఎత్తున పోరాటాలకు ఇతర సంఘాలతో కలిసి పోరాటాలకు ప్రణాళిక రూపొందిస్తామన్నారు. వేల కోట్ల లాభాలను గడిస్తున్న ఫెడ్యూల్ పరిశ్రమల్లో కార్మికులకు ఐదు రూపాయలు కూడా వేతనం పెంచలేదన్నారు. మోడీ ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని తెచ్చిందని దానిపై దేశ వ్యాప్తంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఆంధోళనలు చేస్తుందన్నారు. రాష్ట్ర మహాసభలో 25 తీర్మాలను అమోదించినట్లు సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి తెలిపారు.రాబోయే కాలంలో వివిధ తరగతుల, కార్మికులను ఉద్యోగులను ఐక్యం చేసి పోరాటాలను చేయాలని మహాసభ నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.నాగరాజు, జిల్లా అధ్యక్షులు యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ అండర్ 16 ప్రాబ్లమ్స్ ఎంపికైనా విద్యార్థులు

**పత్తికొండ,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** క్రికెట్ అండర్ 16 ప్రాబ్లమ్స్ కు పత్తికొండకు చెందిన సోనుకైఫ్, ఖలీల్ అబ్రార్ ఎంపిక అయినట్లు పత్తికొండ తాలుకా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు సోమప్ప తెలిపారు. ఆదివారం కర్నూలులో అండర్ 16 క్రికెట్ డిస్టిక్ జట్టు ఎంపిక జరిగిందని సెక్రటరీ శ్రీనువాసులు, కోచ్ అంజిబాబు తెలిపారు.

## అగ్ని ప్రమాదం సమయంలో ఎలా నివారించాలి అవగాహన సదస్సు

**పత్తికొండ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** అకస్మికంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రారంభ దశలోనే ఎలా నివారించాలి అనే అంశాలపై వివరాణాత్మకంగా అవగాహన కల్పించారు. ఆదివారం అగ్నిమాపక వారోత్సవాల సంధర్భంగా పట్టణంలోని ఇన్‌ట్యూషనల్ బిల్డింగ్ అయిన సురక్షిత హాస్పటల్ నందు అవగాహన సదస్సునిర్వహించారు.ఫైర్ ఎక్సింగ్విషర్ వినియోగ విధానంపై ప్రాక్టికల్ డెమో ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.రవికుమార్, డా.జి.పుష్ప,డాక్టర్లు సుధాకర్ ఫైర్ సిబ్బంది ఎం.వెంకటేశ్వర్లు, నాయుడు,చ మున్నా, అంజి, లతీఫ్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ సవరణ బిల్లు అమోదంలో ఓడిన మోడీ రాజీనామా చేయాలి

– ప్రాజెక్టులు మొదలు పెట్టక పోతే త్వరలో డీసీసీ ఆమరణ దీక్ష



**ఆలూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** రాజ్యాంగ సవరణ బిల్లు అమోదం పొందడంలో ఓడిపోయిన ప్రదాని నరేంద్ర మోడీ వెంటనే రాజీనామా చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు న్యాయవాది క్రాంతినాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పూల రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన విలేకర్ల సమావేశంలో క్రాంతినాయుడు మాట్లాడుతు కర్నూలు జిల్లా నీటి ప్రాజెక్టుల పనులు మొదలు పెట్టక పోతే డీసీసీ ఆమరణ దీక్ష చేపడుతుందని, నీటి ప్రాజెక్టుల కోసం కాంగ్రెస్ పోరాటం తీవ్రతరం చేస్తామని ఆయన తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డం పెట్టుకొని డీ లిమిటేషన్ బిల్లు అమోదం పొందాలని కుట్రలు చేశారని, అయితే రాజీవ్‌గాంధీ బిల్లును అడ్డుకోవడం చారిత్రక ఘట్టమన్నారు. మనకు తీరని అన్యాయం జరుగుతుందని తెలిసిన టిడిపి, జనసేన, వైసిపి పార్టీలు మద్దతు ఇవ్వడం దారుణమన్నారు. జనగణన, కులగణన చేసి మహిళా రిజర్వేషన్ మరియు డీ లిమిటేషన్ బిల్లు చేయాలని, జనాభాతో పాటు జీఎస్డీపీ ను కూడా పరిగణంలోకి తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేతలు కోరిన అంశాన్ని ఆయన తెలిపారు. కర్నూలు జిల్లా ప్రాజెక్టుల ఊసేలేకుండా మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున అల్టిమేటం జారీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వేధవతి,గుండ్రేవుల వెంటనే పనులు మొదలు పెట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బోయ లక్ష్మన్న, ఖాదర్‌బాష, వెంకట్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద గడియల్లో.. విషాధ ఘటన

– పూర్వపు విద్యార్థి ఆకస్మిక మృతితో విషాద ఛాయలు



**వెలుగోడు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఎక్కడో స్థిరపడి వివిధ హోదాలలో వ్యాపార రంగాలలో స్థిర పడిన పూర్వపు విద్యార్థులు ఆదివారం సిల్వర్ జుబ్లీ వేడుకలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారు. అయితే ఆనందంగా జరుపుకోవాలనే గడియల్లో అందరి మిత్రుడు సలీం అకస్మికంగా మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మండల పరిదిలోని వేల్పనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి 1986-87 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వపు విద్యార్థులు బాల్య మిత్రులతో పాఠశాలలో ఆనంధంగా సిల్వర్ జుబ్లీ వేడుకలు నిర్వహించుకునే వేళ తమతో పాటు చదువుకున్న ఎస్.అబ్దుల్ సలీం(55) అకస్మికంగా అస్వస్థతకు గురై మృతి చెందడంతో విషాద సంఘటన చోటు చేసుకుంది. వేడుకలలో పాల్గొన వలసిన సలీం గుండెపోటు కు గురి కావడంతో చికిత్స నిమిత్తం కర్నూలు ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతు కోలుకోలేక ఆదివారం తెల్లవారుజామున మృతిచెందినట్లు మిత్రులు తెలిపారు. అందరితో ఎంతో అప్యాయంగా పలుకరించే తమ మిత్రుడు ఇకలేరనే విషయం తెలియడంతో వారి భాధలు వర్ణణాతీతం. మృతుడికి ఉపాధ్యాయులు, బాల్యమిత్రులు ఘన నివాళీలు అర్పించారు. పలువురు మృతదేహాన్ని సంధర్శించి ఘన నివాళీలు అర్పించారు. గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

## ఇమామ్ మౌజన్ గౌరవ వేతనము కొరకు మశీదు కమిటిల పత్రాలు అందించండి



**నంద్యాల, ఏప్రిల్ 19, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యనిర్వహణాదికారి జమామ్ మౌజన్‌లు గౌరవ వేతనము తిరిగి పొందాలంటే వారు మశీదు కమిటీల పత్రాలు సమర్పించాలని ఉమ్మడ కర్నూలు నంద్యాల జిల్లా మైనార్టి సంక్షేమాదికారిని సయ్యద్ సబిహాపర్వీన్ చెప్పారు. అమె మాట్లాడుతూ రాష్ట్రవక్ఫ్ బోర్డు అదేశాల మేరకు కర్నూలు. నంద్యాల జిల్లాలో ప్రభుత్వం ద్వారా గౌరవ వేతనము పొందుతున్న ఇమామ్,మౌజన్‌లు తిరిగి గౌరవ వేతనము పొందాలంటే అ సంబందిత మశీదు కమిటీ ప్రసిడెంట్ లేక మత్తవలతి(దర్మకర్త) ఎవరైతే ఉన్నారో వారు మశీలదుకు సంబందించి పత్రాలను ఈ నెల 30వ తేది లోగ జిల్లా వక్స్‌బోర్డుకు సమర్పించాలని చెప్పారు. అలా చేయ్యని వారికి గౌరవ వేతనము రద్దు చేయడము జరుగుతుందని చెప్పారు.

## గూడ్స్ వాహనాల్లో చెక్క షీట్లు వేసి ప్యాసింజర్లను రవాణా చేస్తే చర్యలు

– ఎస్ఐ హరిత



**మద్దికెర, ఏప్రిల్ 19, ప్రభాతవార్త;** గూడ్స్ వాహనాల్లో చెక్క షీట్లు వేసి ప్యాసింజర్లను రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హరిత హెచ్చరించారు. ఆదివారం ఎస్ఐ సా ్థనిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆటోల్లో అధిక ప్రయాణికులు ప్రయాణించడం కూడా ప్రమాదమని తెలిపారు. పరిమితికి మించి ప్రయాణాలు చేసే ఆటోలను కూడా చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఓవర్‌లోడుతో వాహనాలను నడపరాదని డ్రైవర్లను హెచ్చరించారు. నిబంధనలు పాటించని వాహనదారులపై అపరాధ రుసుము విధిస్తామన్నారు. మోటార్ వాహనాల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## అమకతాడులో బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు

**క్రిష్ణగిరి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** మండల పరిదిలోని అమకతాడు గ్రామంలో బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు ఈనెల 25 వతేది నుంచి 27వతేది వరకు జరుగునని గ్రామపెద్దలు, ఉత్సవ కమీటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహింపబడునన్నారు. 25వ తారీకున శనివారం రోజు వీరబ్రహ్మేంద్రస్వాముల వారికి గోవిందమాంబలకు కల్యాణం జరుగునన్నారు. ఆదివారం రోజు సుప్రభాతసేవ, వేదపారాయణం, గురుపూజ, తీర్థప్రసాద వినియోగం, మహాఆశీర్వాదచనములు జరుగునన్నారు. అదే రోజు 9గ్రంటలకు పంచమాంకములు పౌరాణిక నాటకప్రదర్శనములు జరుగును. సోమవారం రోజు ఉదయం 7గంటలకు పాలపండ్ల బండలాగుడు ఎద్దుల పందెం పోటీలు నిర్వహింపబడునన్నారుఈ పోటీల్లో గెలుపొందిన వారికి రూ30వేలు, 20వేలు, 10వేలు, 5వేలు, 3వేలు, 2వేలు బహుమతులు ప్ర దానం చేయబడునన్నారు.సాయింత్రం పరుగుపందెం పోటీలు నిర్వహింపబడునన్నారు.ఈ పోటీ ల్లో గెలుపొందిన వారికి రూ3వేలు, 2వేలు, బహుమతులు అందజేయబడునన్నారు. ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఉత్సవ కమీటీ సభ్యుల, గ్రామస్తులు తెలిపారు.

## శ్రీ గోపాలకృష్ణస్వామి విగ్రహ ప్రతిష్టకు రూ.1,00,011 విరాళం

– ఆలయాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తా

– విరాళం అందించిన టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్



**హొళగుంద, ఏప్రిల్ 19, ప్రభాతవార్త;** మండలంలోని ముద్దటమాగి గ్రామంలో శ్రీ గోపాలకృష్ణస్వామి విగ్రహ ప్రతిష్టకు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్, యువ నాయకుడు ఈబీజీ రాజేంద్రగౌడ్‌లు ఆదివారం రూ.1,00,011 విరాళంగా అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని సన్మానించారు. వారి సేవాభావాన్ని కొనియాడుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ మాట్లాడుతూ శ్రీ గోపాలకృష్ణ స్వామి ఆలయ నిర్మాణం అనేది మనందరి భక్తి, బాధ్యతల ప్రతీక అని తెలిపారు. గ్రామస్తులందరూ ఐక్యంగా ముందుకు వస్తే ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి అవుతుందన్నారు. అలాగే గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుండి తనవంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇదే సందర్భంలో గ్రామస్తులు ఈబీజీ గోవింద్‌గౌడ్‌ని కలిసి ఈనెల 23వ తేదీన నిర్వహించనున్న శ్రీ గోపాలకృష్ణస్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పంపాపతి, ఎర్రిస్వామి, దిడ్డి మల్లయ్య, మోయిన్, రామంజి, రంగ, జనసేన వెంకటేష్, కార్యకర్తలు, గ్రామపెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలకు బిసి సోదరులకు అహ్వానము





**కోవెలకుంట్ల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్ట ప్రజల అరార్థ్యదైవమైన పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 26నుండి మే 7వ తేది వరకు నిర్వహిస్తున్నారు. ఈవేడుకలుకు రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖమంత్రి సోదరులు బనగానపల్లె మాజీ సర్పంచు బిసి రాజారెడ్డి, బిసి అమరనాథరెడ్డికి కమిటి సభ్యులు అహ్వాన పత్రికను అందించి అహ్వానించారు. అదివారము ఉదయం అలయకమిటి చైర్మన్ చిన్నవెంకటసుబ్బారెడ్డిన(గుండయ్య)వైస్ చైర్మన్ కర్రిమద్దెల లక్ష్మినాగేంద్రాబాబులు వారికి అహ్వాన పత్రికతనలు అందించి అహ్వానించారు. వీరి వెంటను పెనుగొండ రాజశేఖరు, కొమ్మురాజు తదితరులు వాసగిరి బదుబాబు, ఓవిసుదర్శనరెడ్డి, కర్రిమద్దెల మురళీ, మెకానిక్ దస్తగిరిలు ఉన్నారు.

## అల్లు గుండు గ్రామంలో నూతన ఆలయం ఏర్పాటు..



**వెల్దుర్తి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అలుగును గ్రామంలో ఈనెల 18 నుండి 20 వరకు నూతన ఆలయ విగ్రహ ప్రతిష్టలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, పోతురాజు ప్రతిష్ట, శిఖర ప్రతిష్ట చేస్తున్నామన్నారు. జలాదివాసం స్వస్తి కార్యక్రమం, ఆదివారం దాన్యాదివాసం సాయ్యాదివాసం స్వస్తి , 20 విగ్రహ, ద్వజ, శికర ప్రతిష్ట కార్యక్రమం కార్యక్రమంలో సోమవారం అనగా వేద పండితుల సమక్షంలో ప్రతిష్ట చండీ హోమం, జరిగింది. 20న సుంకులమ్మ విగ్రహ ప్రతిష్ట, పోతురాజు ప్రతిష్ట, శిఖర ప్రతిష్ట, పూర్ణాహుతి జరుగునన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు

## పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చూడాలి

**దేవనకొండ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త;** మండలకేంద్రమై దేవనకొండలో పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. దేవనకొండ-కర్నూలు రహదారిలోని హెచ్‌పీ పెట్రోల్ బంకులో మాత్రమే పెట్రోల్, డీజిల్ స్టాకు ఉందని, భారత్, నయారా పెట్రోల్ బంకుల్లో స్టాకు లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వాహనదారులకు సరిపడా డీజిల్, పెట్రోల్ అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు.

## నేడు పల్లెదొడ్డిలో శ్రీశ్రీశ్రీ సుంకులా పరమేశ్వరి దేవతా ప్రతిష్ట



**దేవనకొండ, ఏప్రిల్ 19, ప్రభాతవార ;** మండలంలోని పల్లెదొడ్డి గ్రామంలో ఈనెల 20వ తేదీన సోమవారం శ్రీశ్రీశ్రీ సుంకులా పరమేశ్వరి దేవతా ప్రతిష్ట కార్యక్రమం చేపడుతున్నట్లు గ్రామపెద్దలు ఆదివారం తెలిపారు. ఆదివారం ఆలయంలో మహాగణపతిపూజ, పణ్యాహవచనం, పంచగవ్య ప్రాశనం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారంనాడు అమ్మవారి విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్ఠించడం జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. వచ్చే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

## చర్చి నిర్మాణాలకు రూ.40 వేలు ఆర్థిక సాయం చేసిన జక్కయ్య



**మంత్రాలయం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన నందవరంలోని ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న ఇండియన్ ఎంబీ చర్చి నిర్మాణానికి, అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నిర్మిస్తున్న యోహోషువ, తండ్రి కుమార పరిశుద్ధాత్మ చర్చి నిర్మాణానికి బూదురు గ్రామ వైసీపీ నాయకుడు మీనిగి జక్కయ్య ఒక్కో చర్చి నిర్మాణానికి రూ.20 వేలు చొప్పున రెండు చర్చిలకు రూ.40 వేలు ఆర్థిక సాయం చేశారు. మంత్రాలయం మండల బూదూరు గ్రామంలో జక్కయ్య స్వగృహంలో సంఘ పెద్దలకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జక్కయ్యకు శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు. సంఘ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ పెద్దలు ప్రభుదాస్, దేవ సహాయం, కిషోర్, నరసన్న, లాజరు, బుడ్డన్న, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం

– ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థిని



**మంత్రాలయం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త;** ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో రచ్చుమర్రి మోడల్ స్కూల్ విద్యార్థిని దొడ్డయ్యగారి పద్మ ఉత్తమ ప్రతిభ కనబరిచింది. బైపీసీలో మొత్తం 455 మార్కులకు గానూ 443 మార్కులు సాధించి ఔరా అనిపించింది. వేలకు వేల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ కాలేజీల్లో చదివే విద్యార్థులు కూడా ఇన్ని మార్కులు సాధించడం కష్టం. అలాంటిది ప్రభుత్వ కాలేజీలో చదువుతూ అందరితో పోటీపడి ఇన్ని మార్కులతో పాస్ కావడం చాలా ఆనందించదగ్గ విషయం. ఉత్తమ మార్కులతో పాసైన పద్మను ప్రిన్సిపాల్ అశోక్‌నాయక్, తల్లిదండ్రులు అంజినయ్యలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరింత ఉన్నత చదువులు చదివి సమాజానికి సేవలు అందించాలని వారు కోరారు.

## సంకల్పసేవకుడికి సన్మానం

– బదిలీపై వెళ్తున ్న కమిషనర్ విశ్వనాథ్‌కు అధికారుల సత్కారం

**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** కర్నూలు రూపురేఖలు మార్చాలనే ఎన్నో వినూత్న కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందిన పి విశ్వనాథ్‌కు అధికారులు ఘనంగా సత్కరించారు. బదిలీపై వెళ్తున్న కమిషనర్‌కు ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో సన్మానసభ ఏర్పాటు చేవారు. కమిషనర్ పనితీరును అభినందించిన అధికారులు సిబ్బంది శాలువాలు, పూలమాలలు జ్ఞాపికలతో సత్కరించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనతికాలంలోనే క్లీన్ అండ్ గ్రీన్ సిటి ప్రక్షాళనలు, వినూత్న కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించామంటే కార్పొరేషన్ అధికారులు సిబ్బంది సహకారం ఎంతో కీలకమన్నారు. అందరి సమిష్టి కృషితోనే అన్నింటా అగ్రస్థానంలో ఉన్నామన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్యాధికారి డా.ఎం రఘు, ఆర్వో స్వర్ణలత, కార్యదర్శి నాగరాజు, ఎంఈ గిరిరాజ్, సూపరింటెండెంట్‌లు సుబ్బన్న, మంజూర్ బాష, నాగరాజు, రామకృష్ణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, డిఈలు, ఏఈలు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవరకు సర్వం సిద్ధం



**రుద్రవరం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మండల కేంద్రం రుద్రవరంలో నేడు జరగబోయే పెద్దమ్మతల్లి దేవరకు సర్వం సిద్ధం. సోమవారం, మంగళవారం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ బోయే పెద్దమ్మతల్లి దేవరకు రుద్రవరం గ్రామం వాడ వాడలా విద్యుత్ కాంతులతో వీరాజిల్లుతుంది. ఈదేవర సందర్భంగా రుద్రవరంలో ప్రతిఇంటా బంధుమిత్రులతో సందడి వాతావరణం నెలకొంది. ఈదేవరను ప్రజలందరు సఖసంతోషాలతో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నారు. దేవరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సిరివెళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాము ఆధ్వర్యంలో ఎస్ఐ జయప్ప ముందస్తుగా పోలీస్‌బందోబస్తును పటిష్టంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం పశువైద్యశాల ఏడి మనోరంజన్ ప్రతాప్ ఆధ్వర్యంలో ఇంచార్జీ ఈవో వడ్డె రామకృష్ణ పర్యవేక్షణలో పెద్దమ్మతల్లి అవరణలో కళాజాత ప్రొగ్రామ్ ఏర్పాటు చేశారు.

## కొలనుభారతి దారిలో గేటు ఏర్పాటు





**కొత్తపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** కొలనుభారతి క్షేత్రం దట్టమైన నల్లమల అడవిప్రాంతంలో (నల్లమల టైగర్ రిజర్వే సమీపం) ఉండడం వల్ల భద్రత దృష్ట్యా కొలనుభారతి వెళ్లెదారిలో అటవీశాఖ అధికారులు గేటు ఏర్పాటు చేశారు. కొలనుభారతి టైగర్ రిజర్వు ప్రాంతాల్లో ఉండడంతో వన్య ప్రాణులకు సంరక్షణ సమీప నివాసాన్ని ఏర్పాటు చేసుకున్న శివపురం చెంచుగూడెం గిరిజనులకు హని తలెత్తకుండా ఏర్పాటుచేసినట్లు అటవీశాఖ అధికారులు ఎఫ్‌డివో కృష్ణాకాంత్, సెక్షన్ అఫీసర్ జ్యోతి స్వరూప్‌లు పేర్కొన్నారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆలయానికి చేరుకునేందుకు అనుమతి ఉంటుందన్నారు. సాయంత్రం 6 గంటల తర్వాత గేటుమూసేస్తామన్నారు. వన్యప్రాణులకు సంరక్షణ, జనాలకు అటవీమృగాల నుండి ఎటువంటి హాని కలగకుండా గేటు ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు. **జలపాతం వద్దకు వెళ్లెందుకు అనుమతిలేదు:** అటవీశాఖ అధికారుల సమాచారం ప్రకారం భద్రతకారణాల దృష్ట్యా అటవీశాఖ నిబంధనల వల్ల జలపాతం వద్దకు వెళ్లెందుకు అనుమతిలేదన్నారు. ఈజలపాతాలు నల్లమల అడవిలో ఉండడం వల్ల వర్షాకాలంలో ప్రవాహం ఉన్నప్పుడు లేదా అడవిలో కృరామృగాలు సంచారం ఉన్నప్పుడు అటవీ అధికారులు పర్యాటకుల రక్షణ కోసం జలపాతంకు వెళ్లె మార్గాన్ని బారికేడ్లతో మూసివేశారు. క్షేత్రంలోని అమ్మవారి దర్శనానికి ఎటువంటి అభ్యంతరం ఉండదు కానీ లోపల వుండే జలపాతాల వద్దకు వెళ్లడం పూర్తిగా అటవీశాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని వారు సూచించారు.

## హాస్పిటల్‌లో అగ్నిమాపక అవగాహన కార్యక్రమం




**ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఎమ్మిగనూరు అగ్నిమాపక కేంద్రాధికారి జి. రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం శిల్ప హాస్పిటల్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేసి, వాల్ పోస్టర్లు అంటించారు.ఈ సందర్భంగా శిల్ప హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ జి. శిల్ప, డాక్టర్ శ్రావణి, డాక్టర్ మహేష్, హాస్పిటల్ మేనేజర్లు మాచాని శివశంకర్, శ్రీకాంత్, హన్సారి ప్రో మరియు ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SYEEDA SHAHEENA BANU W/o SYED NAWEED ANWAR, R/o 25/400, Havana Pet, VTC & PO: Adoni, Sub District: Adoni, District: Kurnool, Andhra Pradesh-518301, have changed my name to SYEDA SHAHEENA BANU.

(Ro.No.2557)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

04 page 20_04 page 20.qxd 19-04-2026 PM 10:30 Page 1



# చెంచు దుకాణాల మధ్య సమన్యాయం ఎక్కడ..?

**: అనుమతులు లేకుండా దుకాణం నిర్మాణమా..?**
**: పాలకమండలి తీర్మానాలు అయినవాళ్లకేనా..?**

**శ్రీశైలం ప్రాజెక్టు ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**



శ్రీశైలం మల్లన్న క్షేత్రంలో పాలకమండలి సభ్యుల తీర్మానాలు కొందరి చెంచులకేనా...? అని ఆ వర్గాల్లో పెదవిరుస్తున్నారు. చెంచుల దుకాణాల ఏర్పాట్లలో సమన్యాయం పాటించకుండా అధికార పార్టీ లో ఉన్న కొందరి చెంచులకే పెద్ద పీట వేయడం చర్చనీయాంశముగా మారింది. సమన్యాయం పాటించాల్సిన పాలకమండలి, దేవస్థానం అధికార యంత్రాంగం సవతి తల్లి ప్రేమ చూపడం సరికాదని చెంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవస్థానం అవసరాల రీత్యా చెంచులకు గతంలో కేటాయించిన ఆరు దుకాణాలను తొలగించడం జరిగింది. వారిలో ఐదు మందికి అపరిశుభ్రత వాతావరణం కలిగిన చోట దుకాణాలు కేటాయించడం, అధికార పార్టీకి వెంట ఉన్న ఓ దుకాణానికి పాలకమండలి, దేవస్థాన అధికారులు పచ్చ జెండా ఊపడం పలు విమర్శలకు దారితీస్తుంది. దేవస్థానంలో చెంచులకు పెద్దపీట వేస్తున్నామన్న చెప్తున్న అధికారులు చెంచుల మధ్య విద్వేషాలను సృష్టిస్తున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి. దుకాణ నిర్మాణానికి అవకాశం కల్పిస్తున్న పాలకమండలి మిగతా చెంచులకు కూడా అదే స్థానంలో దుకాణాలు నిర్మాణం చేసుకునే విధంగా అవకాశం ఇవ్వాలని చెంచులు కోరుతున్నారు. ఆలయం ప్రధాన రహదారిని ఆనుకొని నూతనంగా నిర్మించబడుతున్న దుకాణానికి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణం జరపడం లోగుట్టు...? ఆంతర్యం ఏమిటన్నది ప్రశ్నార్ధకంగా క్షేత్రంలో మారింది. అనుమతులు లేకుండా నిర్మాణం జరుపుతున్న దుకాణం పనులను తక్షణమే నిలిపివేయాలని చెంచులు కోరుతున్నారు. ఈ దుకాణ నిర్మాణంలో రెవెన్యూ విభాగంలో ఓ అధికారి అండగా ఉంటూ తెరవెనక పనులు ముమ్మరం చేస్తున్నాడు అన్న విమర్శలు కూడా వినబడుచున్నాయి. ఈ దుకాణ యజమానులుగా వ్యవహరిస్తున్న వారు సాటి చెంచులపై దాడులకు దిగుతున్నారన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పెట్టుబడిదారులుగా ప్రైవేట్ వ్యక్తులు ఎక్కడి సర్దుబాటులు...? అక్కడ చేసి విద్యుత్ స్తంభాల మార్పిడి కూడా జరిపి పనులు సాగిస్తున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అధికార బలం, ప్రైవేట్ వ్యక్తుల పెట్టుబడి, ఒకరి కె వంతు పలకడం, చెంచు కుటుంబాల మధ్య ఆద్యం పోసినంత పనవుతుందని క్షేత్రంలో వైరల్ గా మారింది. నూతనంగా నిర్మిస్తున్న చెంచు దుకాణంపై దేవదాయ శాఖ ఉన్నతాధికారులు పరిస్థితులను సమీక్షించి చెంచులందరికీ ఒకే వరుసలో దుకాణాలు నిర్మాణం జరిపి సమన్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బాధిత చెంచు కుటుంబాలు కోరుతున్నారు

# వైసిపి నుండి టిడిపిలోకి చేరిక..



**ఆదోని ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**
ఆదోని పట్టణంలోని అరుణ్ జ్యోతి నగర్ వాసులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరిక కావడం జరిగింది మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆదోని నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ మీనాక్షి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు వారికి తెలుగుదేశం పార్టీ మారెప్ప, భూపతి, నారాయణ, ఎతిరాజు, అశోక్, చిన్న తాయన్న, నరసన్న, రవి, మీరు వెంట 250 కుటుంబాలకు కండువా వేసి ఘనంగా తెలుగుదేశం పార్టీలోకి వారిని ఆహ్వానించారు. ..ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు మాట్లాడుతూ ఆదోని పట్టణంలోని అరుణ్ జ్యోతి నగర్ నుండి ఆదివారం 250 కుటుంబాలు తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇవి మొదటి నుంచే తెలుగుదేశం పార్టీలో పాత కుటుంబాలేనని, కొన్ని వ్యక్తిగత సమస్యలు మరియు పరిస్థితుల కారణంగా కొంతకాలం వేరే పార్టీలో ఉన్నారని తెలిపారు. ఇప్పుడు మళ్లీ తమ సొంత ఇల్లు అయినటువంటి తెలుగుదేశం పార్టీలోకి చేరడం పార్టీ బలోపేతానికి నిదర్శనమని అన్నారు. నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఆదోని పట్టణంలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మాత్రమే రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని, పార్టీ అధినేతల నాయకత్వంపై నమ్మకంతో ప్రజలు ముందుకు వస్తున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారందరికీ స్వాగతం పలుకుతూ, వారికి తగిన గుర్తింపు, గౌరవం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ ఆదోని పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, మండల అధ్యక్షులు శివప్ప, సిద్ధలక్ష్మీనారాయణ, సంజీవ్, జయరాం, చిట్టిబాబు, పర్ష, వీరేష్, నాగరాజ్, శివ, వలమన్న. వార్డ్ నాయకులు అమర్ ప్రకాష్, రామలింగ, ఈరన్న, నాగరాజ్, కృష్ణ, నరసన్న, ఇక వార్డ్ నాయకులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ నూతన డిఎస్పీగా.. శ్రీనివాసరావు బాధ్యతలు

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**



ఆళ్లగడ్డ నూతన డిఎస్పీగా శ్రీనివాసరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరులో స్పెషల్ బ్రాంచి డిఎస్పీగా పనిచేస్తున్న ఆయన వారం క్రితం ఆళ్లగడ్డకు బదిలీచేసిన విషయం విధితమే. ఆళ్లగడ్డలో బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్టచర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈవ్‌టీజింగ్ బెట్టింగ్ పేకాట తదితర అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. పెండింగ్ కేసులను సత్వరమే పర్కిరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు అందరు సహకరించాలని కోరారు. అన్నివర్గాల వారికి చట్టం ప్రకారం న్యాయం చేస్తానని తెలిపారు. డివిజన్ పరిధిలోని పోలీసుల సమస్యలను కూడ తెలుసుకొని పరిష్కరించేదిశగా తాను కృషిచేస్తానన్నారు. అంతకుముందు ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు సిబ్బంది ఆయన పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

# న్యాయమూర్తులను కలిసిన కలెక్టరు



**నంద్యాల, ఏప్రిల్ 19, ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాట పట్టణంలోని రోడ్డు భవనాల శాఖ అథిదిగృహములో హైకోర్టుకు సంబందించి ముగ్గురు న్యాయమూర్తులను కలెక్టరు రాజకుమారి మర్యాద పూర్వకముగా కలిసి పూలమొక్కలను అదించారు. ఏపి హైకోర్టు న్యాయమూర్తి కృష్ణమోహన్ (కర్నూలుజిల్లాకు పరిపాలన న్యాయమూర్తి)ని మర్యాదపూర్వకముగ ఖకలిసి అత్మీయంగా శుభాబినందలు తెలిపారు. అలాగే ఏపి హైకోర్టు మరో న్యాయమూరివ్త కె.శ్రీనివాసరెడ్డిని మర్యాద పూర్వకమగూ కలిసి శుబాబినందనలు తెలిపారు. అలాగే హైకోర్టు మరో న్యాయమూర్తి ఏ.హరిహరనాదశర్మను పూల మొక్కను అందించి శుబాభినందనలు తెలిపి సాదారణంగా అహ్వానించారు.

# జాతీయస్థాయి హాకీ పోటీలకు జెరూషా ఎంపిక



**నంద్యాల ,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:**
నంద్యాల కీర్తి కిరీటంలో మరో మైలురాయి. జాతీయ స్థాయి హాకీ పోటీలకు జెరూషా ఎంపిక కావడంతో జిల్లా క్రీడారంగానికి మరో అరుదైన గౌరవం దక్కింది. జాతీయ స్థాయి హాకీ క్రీడల్లో యువ క్రీడాకారిణి రామనాథుల జెరూషా క్రిస్టయానా తన ప్రతిభను చాటుకుంది. ఢిల్లీ వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మక బాలికల అండర్-17 సబ్ జూనియర్స్ పోటీలకు ఎంపికై నంద్యాల ఖ్యాతిని జాతీయ స్థాయికి తీసుకెళ్ళిందని పలువురు కొనిఒయాడారు. ఈ నెల 23 నుండి మూ 9వ తేదీ వరకు దేశ రాజధాని ఢిల్లీలో బాలికల అండర్-17 సబ్ జూనియర్స్ జాతీయ స్థాయి హాకీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సంధర్భంగా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు చాణిక్యరాజు, కోచ్ శ్రావణ్‌కుమార్ ఆమె అభినంధించారు.

# నేడు గ్రీవెన్సులో ప్రజాపిర్యాదుల స్వీకరణ

**నంద్యాల, ఏప్రిల్ 19, ప్రభాతవార్తప్రతినిది**
నంద్యాల పట్టణంలోని కలెక్టరు కార్యాలయంలో పిజిఅర్‌యస్ హాల్లో ప్రజా పిర్యాదల కార్యక్రమముయ నిర్వహిస్తున్నట్లు కలెక్టరు రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి ఉష్ణాగ్రత్తల దృశ్య ఈకార్యక్రమము ఉదయం9.30నుండి మద్యహ్నాము 1గంటకు ముగిస్తున్నట్లు అమె తెలిపారు. ఈకార్యక్రమము జిల్లా కేంద్రములోనే కాకుండా అన్ని డివిజన్ కేంద్రములు, నియోజక, మండల కేంద్రాల్లో నిర్శహించడము జరుగుతుందని చెప్పారు. కావున ఉష్ణోగ్రత్తల తట్టుకుని ఇంత దూరము రావడము కంటే ఇక్కడే మీమీ మండలాల్లో పిర్యాదులు అందించాలని కోరారు. ప్రతి పిర్యాదును తాను అన్‌లైన్ ద్వారా పర్యవేక్షన చేస్తున్నామని చెప్పారు. కావున ఎండలకు తట్టుకుని వ్యయప్రసలకు ఒర్చుకుని ఇక్కడకు రావడము కంటే అక్కడే మీ సమస్యలను వినిపించాలని సూచించారు.

# పచ్చి టెంకాయల వ్యాపారంలో.. పచ్చి మోసం..!?

**: కొబ్బరి నీళ్ల పేరుతో దోపిడీకి పాల్పడుతున్న వ్యాపారులు**
**: ఒక లీటర్ కొబ్బరి నీళ్లు, రూ।180 విక్రయాలు**
**: కుళ్ళిన కొబ్బరి నీళ్లు.. వైరస్ సోకిన పచ్చి టెంకాయ నీళ్ల వ్యాపారం**



**ఆత్మకూరు ఏప్రిల్ 19 ప్రభాతవార్తః**
ప్రకృతితో పండిన పంటలో సాధారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి మనిషికి గుర్తుకు వచ్చేది పచ్చి టెంకాయ నీళ్ల వేసవికాలంలో అధిక వేడితో తల్లడిల్లి పోతున్న ప్రతి రోగికి ఈనీలే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్తారు అయితే ఈ పచ్చ టెంకాయల వ్యాపారం... పచ్చి మోసం జరుగుతుంది అని చెప్పవచ్చు ఈ వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతుంది అధిక ధరలతో ఒక లీటరు టెంకాయలు నీళ్ల "రూ "180, విక్రయాలు కొనసాగిస్తున్నారు ఈ నీళ్లలో నీళ్ల లేని ఒగురుగా ఉండే టెంకాయ నీళ్ల, వైరస్ సోకిన పచ్చి టెంకాయలు కుళ్ళిన టెంకాయ నీళ్లను కలుపుతూ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు ఒక్క పచ్చి టెంకాయ రూ 50 నుంచి 70 రూపాయలు మార్కెట్లో ధర పలుకుతుంది అనారోగ్యంతో కొన్ని తెచ్చుకుంటున్న ప్రజలకు పొంచి ఉన్న ప్రమాదంగా మారుతుందని చెప్పవచ్చు ప్రస్తుతం వేసవి కాలంలో పచ్చి టెంకాయ కు ఉన్నంత విలువ మార్కెట్లో ఏ దానికి లేదు.. ప్రతి మనిషికి ఈ పచ్చి టెంకాయ నీళ్ల ఎంతో ఉపయోగంగా ఉంటాయని వైద్యులు చెప్తారు అయితే ఈ నీళ్లలో ఉండే ప్రకృతి సహజ గుణాలను ఆసరా తీసుకొని వ్యాపారులు రెచ్చిపోతూ ప్రజలపై అధిక ధరలు మోపుతున్నారు ఒకప్పుడు పచ్చి టెంకాయ ధర కేవలం 15 రూపాయల నుంచి 20 రూపాయల వరకే ధర పలికేది రవాణా ఖర్చుల పేరుతో అధిక ధరలతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు సామాన్యుడికి భారంగా మారిన ఈ సిండికేట్ వ్యాపారంపై తగు చర్యలు తీసుకోకపోతే ప్రజలకు పెద్ద ఎత్తున కుళ్ళిన వైరస్ తాగిన పచ్చి టెంకాయ నీళ్లతో ప్రాణాపాయం ఉంటుందని పలువురు ప్రజలు వాపోతున్నారు

# పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి - కమీషనర్



**నందికొట్కూరు,ఏప్రిల్ 19,ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర...స్వర్ణాంధ్ర కు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని దీనికి పట్టణ ప్రజల సహకారం ఉండాలని అప్పుడే అధి సాధ్యమవుతుందని పట్టణ మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారం కమీషనర్ పట్టణంలో జరుగుతున్న శానిటేషన్ పనులను తనిఖీలు చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతు శానిటేషన్ సిబ్బంది భాధ్యాతాయుతంగా పని చేయాలని, వీధులలో ఏర్పాటు చేసిన తొట్టిలలో నిండిన చెత్తను ఏరోజుకారోజు ట్రాక్టర్ల ద్వారా తొలగించి యార్డుకు తరలించాలని, ప్రజలు కూడా తమ ఇళ్ళ వద్దకు వచ్చిన శానిటేషన్ సిబ్బందికి తడి చెత్త పొడి చెత్త ఇచ్చేయాలని లేదా తమ కాలనీలో ఏర్పాటు చేసిన తొట్టిలలో వేయాలని ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదని, ఇది మున్సిపల్ నిభంధనల మేరకు తప్పని, దీనిపై జరిమానా విధించే అవకాశం కూడా ఉందని కావున ప్రజలు తమ ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి మున్సిపల్ సిబ్బందికికి సహకరించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కమీషనర్ తెలిపారు. అలాగే శానిటేషన్ సిబ్బంది తమకు కేటాయించిన ప్రాంతంలో సమయపాలన పాటిస్తూ విధులను సక్రమంగా నిర్వహించాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# బైకు దొంగలు అరెస్ట్

**రెండు బైక్‌లు స్వాధీనం**

**ఆదోని క్రైమ్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**




ఆదోని రూరల్ పరిధిలో పోలీసులు చురుగ్గా వ్యవహరించి రెండు మోటార్‌సైకిల్ దొంగతనం కేసులను ఛేదించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ సి. నల్లప్ప ఆదేశాల మేరకు ఇస్వీ పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇస్వీ ఎస్ఐ మహేశ్ కుమార్ ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు సుదర్శన్, భీరప్ప, వెంకటేష్, కిరణ్ కుమార్, రామచంద్ర మరియు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు కలిసి కేసుల దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ క్రమంలో క్రైమ్ నంబర్లు 30/2026, 31/2026 కేసుల విచారణలో భాగంగా ఆదివారం (19042026) ఆదోని మండలం ఇస్వీ గ్రామం వెలుపల, ఆదోని-మాధవరం రోడ్డులోని దాదా పీర్ దర్గా సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసిన వారు మాదిగ మనోజ్ కుమార్ (20), బళ్ళారి (కర్ణాటక) మరియు మాదిగ రాముడు చరణ్ (25), అగసనూరు గ్రామం, కోసిగి మండలం. వారి వద్ద నుండి రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల పరిశీలనలో ఆ వాహనాలు సంబంధిత దొంగతనం కేసులకు చెందినవేనని నిర్ధారణ అయింది. దీంతో ముద్దాయిలను అరెస్ట్ చేసి, రెండు మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

# స్వచ్ఛభారత్ కార్మికుల వేతనం ఎక్కడ..?

**ఆదోని క్రైమ్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**



ఆదోని మండలం మండగిరి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు సుమారు ఐదు నెలలుగా వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. మొత్తం 9 మంది కార్మికులు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. కార్మికుల కథనం ప్రకారం, గత ఐదు నెలలుగా తమ అకౌంట్లలో వేతనాలు జమ కాలేదని తెలిపారు. కుటుంబ పోషణ కూడా కష్టంగా మారిందని, అప్పులు చేసి జీవనం సాగిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరఫున పనిచేస్తున్నప్పటికీ తమకు సరైన పారితోషికం అందకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ విషయంపై మండగిరి గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులను వివరణ కోరగా, "వేతనాలు ఇప్పటికే విడుదల చేసి కార్మికుల అకౌంట్లకు పంపించాము. అయితే అవి కార్మికుల ఖాతాల్లో జమ కాలేదని చెబుతున్నారు. ఎక్కడ లోపం జరిగిందో పరిశీలిస్తున్నాము" అని తెలిపారు. వేతనాలు విడుదలయ్యాయని అధికారులు చెబుతుండగా, కార్మికుల ఖాతాల్లో జమ కాలేదని వారు చెప్పడం గందరగోళానికి దారితీస్తోంది. బ్యాంకింగ్ సమస్యా? లేక పరిపాలనా లోపమా? అన్నది స్పష్టత రావాల్సి ఉంది. ఈ సమస్యపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, కార్మికులకు రావాల్సిన బకాయిలను చెల్లించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

# మద్యం దుకాణాలను తనిఖీ చేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు

**నందికొట్కూరు,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:**



జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్‌శాఖ అధికారుల ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని మిడుతూరు, పగిడ్యాల మండలాలతో పాటు బ్రాహ్మణకొట్కూరు లోని మద్యం దుకాణాలను స్తానిక ఎక్సైజ్‌శాఖ అధికారులు ఆదివారం అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు మద్యం దుకాణాలలో విక్రయిస్తున్న సదరు మద్యం దుకాణకి చెందినదా కాదా లేదా మరేదైన కల్తీ జరిగిందా అని పలు కారణాలతో పరిశీలనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా తనిఖీలు నిర్వహించి దుకాణంలో ఉన్న మద్యం శాంపిల్స్ సేకరించి వాటిని పరీక్ష నిమిత్తం కర్నూలు ల్యాబ్‌కు పంపేందుకు సేకరించినట్లు అధికారులు తెలిపారు. అలాగే మద్యం దుకాణాలు సమయపాలన పాటించేలా మద్యం దుకాణం ఉదయం 10 గంటలనుండి రాత్రి 10 గంటల వరకు, బార్ అండ్ రెస్టారెంట్లు ఉదయం 10 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే వినియోగదారునుకి అమ్మే ప్రతి బాటిల్ స్కానింగ్ చేసి అమ్మే విధంగా ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా స్కానింగ్ చేసి విక్రయిస్తున్నారన్నారు. మద్యం అధిక ధరలకు అమ్మకుండా చర్యలు తీసుకోవడం కొరకు మేమే స్వయంగా ప్రైవేట్ వ్యక్తుల ద్వారా మద్యం కొనుగోలు చేయడం, అలా అమ్మిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామని వారు తెలిపారు. ఈ తనిఖీలలో నందికొట్కూరు ఎక్సైజ్ సి.ఐ.రామాంజనేయులు, ఎక్సైజ్ శాఖ ఎస్సైలు జాఫరుల్లా, భాష్యం శ్రీనువాసులు, హెడ్‌కానిస్టేబుళ్ళు శంకర్‌నాయక్, కుమారి, కానిస్టేబుళ్ళు శివన్న, సుధీర్, మధుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు.. దూరంగా ఉండాలి

**: నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేసిన కర్నూలు నాలుగవ పట్టణ సిఐ విక్రమసింహా..**



**కర్నూలు అర్బన్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**
కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఫోర్త్ టౌన్ సీఐ విక్రమ సింహ హెచ్చరించారు.

# యాగంటిపల్లెలో వృద్ధురాలి మృతి

**- కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని**



**బనగానపల్లె, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**
మండలంలోని యాగంటిపల్లె గ్రామానికి చెందిన బండి నాగేశ్వర్ రెడ్డి తల్లి బండి కళావతమ్మ (80) అనారోగ్య కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి వారి స్వగృహానికి చేరుకుని మృతదేహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి వెంట సోమన్నగారి ప్రసాద్ రెడ్డి, యామ చిన్న పుల్లారెడ్డి, యామ సుధాకర్ రెడ్డి, ఎస్. రామకృష్ణారెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి తదితరులు హాజరయ్యారు.

# మహిళా బిల్లును అడ్డుకోవడం సిగ్గుచేటు ..!

**: నరవ శశిరేఖ**

**పెద్దకడబూరు ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**



పార్లమెంటు లో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడము సిగ్గుచేటని ఇది దేశ మహిళల ఆకాంక్షలకు విరుద్ధమని టిడిపి మహిళా జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ అన్నారు ఆదివారం ఆమె పెద్ద కడబూరులో విలేకరులతో మాట్లాడుతూ మహిళలకు సమిచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు తీసుకువచ్చిన చారిత్రాత్మక బిల్లును అడ్డుకోవడమనేది కోట్లాది మహిళల న్యాయమైన హక్కును హరించడమే, దేశ రాజకీయ వ్యవస్థలో మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తున్న ఆవశ్యకతను విపక్షాలు అర్థం చేసుకోలేకపోయాయన్నారు మహిళలు కేవలం ఓటర్లు మాత్రమే కాదు పాలనలో కీలక భాగస్వాములు, వారు గొంతుకను వినిపించి వేదికగా ఈ బిల్లు ఎంతో కీలకమన్నారు

# నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్తః**
కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి విశ్వనాథ్ ఆదివారం తెలిపారు. కార్యక్రమానికి నగరపాలక చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరవుతారని కాలనీల్లో మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగలు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖీతపూర్వకంగా సమర్పించవచ్చన్నారు. ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా హెచ్‌టీటీపిఎస్.//.మీకోసం. ఏపీ.జివోవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ తెలిపారు.